ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

## తప్పనిసరిగా పాటించాలి



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

వివరాలు 2లో

18వ వసంతంలోకి...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ - కృష్ణా

శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 8

### సూక్ష్మ పోషకాల లోపాలపై...

# రైతులకు అవగాహన కల్పించండి

- ఉద్యాన పంటలకు స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేయాలి
- ఉపాధి హామీ శ్రమ శక్తి సంఘాల గ్రూప్ వ్యవస్థను బలోపేతం చేయాలి
- కొత్త గ్రూపులను త్వరితగతిన ఏర్పాటు చేయాలి
- క్షేత్రస్థాయి సుడిగాలి పర్యటనలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎ.కొండూరు, జి.కొండూరు, జనవరి 30, మేజర్ న్యూస్ :** రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై మొగ్గు చూపేలా, భూమిలో సూక్ష్మ పోషకాల లోపాన్ని అరికట్టేలా రైతులకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. ఇందుకు పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటన, ఆకస్మిక తనిఖీల్లో భాగంగా కలెక్టర్ గురువారం ఎ.కొండూరు, జి.కొండూరు మండలాల్లో పర్యటించారు. జి.కొండూరు చెవుటూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాబడిన నిమ్మతోటను, ఎ.కొండూరు రామచంద్రాపురంలో ఆపిల్ బేర్ (సీమరేగు)ను పరిశీలించారు. తోటల్లో సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి.. సకాలంలో పోషకాలు ఇచ్చేలా రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని, ఉద్యాన శాఖ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించేలా చేయూతనందించాలని సూచించారు. తోటల్లో కూరగాయలు, చిరుధాన్యాలను అంతర పంటగా వేసుకునేలా, కలుపు సమస్య లేకుండా చూడాలన్నారు. ఉద్యాన పంటలకు స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేయాలని, ఆదర్శ రైతులతో ఇతర రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో సీసీ రోడ్ల నాణ్యతపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. రహదారులతో పాటు ఇరువైపులా డ్రెయిన్లు ఉండేలా చూడాలని సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ చెవుటూరులో పశువుల షెడ్‌ను పరిశీలించారు. ఈ షెడ్ల ఉపయోగాలను పాడి రైతులకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు.



#### దినసరి వేతనం రూ. 295కు తక్కువ కాకుండా చూడాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లో దినసరి వేతనం రూ.295కు తక్కువ కాకుండా వచ్చేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచిం చారు. పని ప్రదేశం వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. శ్రమ శక్తి సంఘాల ద్వారా

మిగతా 2లో

## ఏపీని అప్పుల ఊబిలో.. ముంచిన జగన్

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు 2



## ప్రజలను మోసంచేసి గెలవడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు

## ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం ?

## హామీలు మరచి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ నాయకులు

వివరాలు లోపలి పేజీల్లో...



## ప్రజలు బుద్ధి చెప్పినా అబద్ధాలు మానని వైసీపీ నాయకులు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు 7

## జగన్ ఐదేళ్ల పాలనలో దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ 7



ఎంపీ అండదండలతోనే...

## ఇసుక అక్రమ రవాణా

2

నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



(మొదటిపేజీ తరువాయి)

### సూక్ష్మ పోషకాల లోపాలపై రైతులకు అవగాహన కల్పించండి


మేట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, కొత్త గ్రూపులను త్వరితగతిన ఏర్పాటుచేయాలని సూచించారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. ఉపాధి పనులపై ఎంపీడీవోలు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా చెత్తనుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణపై దృష్టిపెట్టాలని, ఉత్పాదకతను పెంచేందుకు ఎంపీడీవోలు కృషిచేయాలన్నారు. సహజ సేంద్రియ ఎరువు తయారీ కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడాలని స్పష్టం చేశారు. ఎక్కువ మంది ఔత్సాహిక రైతులను గుర్తించి, ఉద్యాన క్లస్టర్లను ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకం ఊతంతో సన్నచిన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకం దిశగా ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైన మొక్కలు దగ్గర్లోనే దొరికేలా చూడాలని, దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ మిర్సి రైతులతో మాట్లాడి, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఏర్పాటుచేసిన ఫామ్ పాండ్స్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రమేష్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఉద్యాన తదితర శాఖల అధికారులు ఉన్నారు.

### నియమావళిని తప్పనిసరిగా పాటించాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం (ఎమ్మెల్సీ) ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టరేట్లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ -గుంటూరు గ్రాడ్యుయేట్ల నియోజకవర్గానికి ద్వైవార్షిక ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ విడుదల చేయటం జరిగిందన్నారు. ఫిబ్రవరి మూడో తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 10న నామినేషన్లు వేయడానికి చివరి తేదీ గాను ఫిబ్రవరి 11 న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13న అభ్యర్థుల ఉపసంహరణకు చివరి తేదీ గాను ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి మూడో తేదీన ఓట్ల లెక్కింపు, మార్చి ఎనిమిదో తేదీతో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. జిల్లాలో జనవరి 29 నాటికి మొత్తం 63,143 మంది ఓటర్లు నమోదయి ఉన్నారని వీరిలో 35,343 మంది పురుషులు, 27,796 మంది స్త్రీలు, నలుగురు థర్డ్ జెండర్ గా నమోదయి ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలోని గుడివాడ, మచిలీపట్నం ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లో ముసాయిదా జాబితా ప్రకారం 76 పోలింగ్ స్టేషన్లు సిద్ధంగా ఉంచామని. వీటి కి సంబంధించి నివేదికను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగిందన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) ఈనెల 29వ తేదీ నుండి అమలులో ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే మార్చి ఎనిమిదో తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు తమ పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.సమావేశంలో ఎలక్షన్ సెక్షన్ డిటి ఎం.వి. శ్యామనాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు పంతం గజేంద్రరావు, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, వైఎస్ఆర్సీపీ నాయకులు షేక్ సిలార్ దాదా, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ మతీన్, బీఎస్పీ నాయకులు ఎస్. బాలాజీ పాల్గొన్నారు.

### నట్టల నివారణకు ఉచిత టీకాలు



ఘంటసాల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దేవరకోట గ్రామంలో కెవికె సమన్వయకర్త డా. డి.సుధా రాణి చేతుల మీదుగా నట్టల నివారణకు ఉచిత టీకాలు పంపిణీ చేశారు. మండల పశు వైద్యాధికారి డా.పిన్నమనేని మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను ఈ నెల 31 తో ముగియనున్నాయని పశు పోషకులు అందరూ ఉపయోగించు కోవాలని కోరారు. పాడి పశువులు, గొర్రెలు, కోళ్ళకు పలు రకాల వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. రైతులకు మినరల్ మిక్చర్, నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. కెవికె శాస్త్రవేత్తలు జె.యశ్వంత్ కుమార్, డా.బి. నవీన్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి



విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీఐ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) పటిష్ట అమలుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న లెక్కింపు ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ విడుదలతోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ ముగింపు తేదీ మార్చి 8 వరకు కోడ్‌ను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించేలా డివిజన్, జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎంసీసీ నియమ నిబంధనలు, ఉల్లంఘనలపై చర్యలు తదితర అంశాలను వివరించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, చిహ్నాలు వంటివి తొలగించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన ఫొటోలు, పోస్టర్లు వంటివి తొలగించాలన్నారు. కోడ్ అమలుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయన్నారు.

**2024, డిసెంబర్ 30 వరకు 78,238 మంది ఓటర్లు:**

పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 2024, డిసెంబర్ 30 వరకు చూస్తే ఎన్‌టీఆర్ జిల్లాలో 101 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 45,540 మంది పురుషులు, 32,685 మంది మహిళలు, 13 మంది టీజీ ఓటర్లు మొత్తం 78,238 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు వీలుకల్పించే ఫారం-18 పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలన్నారు. ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో వెయ్యి ఓట్లు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అవసరమైన ఆగ్జలరీ పోలింగ్ బూత్‌లకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని అప్పుల ఊబిలో ముంచిన జగన్

### ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఒక్కసారి ఛాన్స్ అంటూ బీద అరుపులకు చలించి ఆంధ్రప్రదేశ్ ప్రజలు అవకాశమిస్తే.రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచేసి ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారని జగన్ రెడ్డిపై ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.అయిదేళ్లలో కాలంలో జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేయగా, లక్షా 40 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టిందని, ఇప్పుడవి తమ ప్రభుత్వానికి గుది బండగా మారితే, ప్రజలకు శాపంగా పరిణమించాయని విరుచుకుపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల కాలంలో జగన్ ప్రభుత్వం బకాయి పెట్టిన ఆరోగ్యశ్రీ, ధాన్యం, ఫీజు రియింబర్స్ మెంట్ కు రూ.22 వేల కోట్లను సీఎం చంద్రబాబునాయుడు చెల్లించారన్నారు. ఈ మేరకు బుధవారం చైర్మన్ నారాయణరావు కృష్ణా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక అసమర్థుడు పాలన వల్ల రాజ్యం ఎంతమేర నష్టానికి గురవుతుందో ఏపీని చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు.5 ఏళ్ళ జగన్ పాలన వల్ల రాష్ట్రాభివృద్ధి 20 ఏళ్ళు వెనక్కి వెళ్లడమే కాకుండా, అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమైపోయాయన్నారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందన్నారు. 5ఏళ్ళ కాలంలో జగన్ రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తే..వాటి అసలు, వడ్డీ తీర్చడానికి ఏడాదికి రూ.71 వేల కోట్లు అవసరమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. రూ.19,871 కోట్ల ప్రజాధనం దుబారా, సచివాలయాలకు వైసీపీ రంగులు వేయడానికి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. సర్వే రాళ్లపై తన బొమ్మ కోసం రూ.700 ఖర్చు చేసిన ప్రబుద్ధుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. విశాఖలోని రుషికొండపై విలాసంతమైన భవన నిర్మాణానికి రూ.600 కోట్లు ఖర్చు చేశారన్నారు. తాడేపల్లిలోని తన ప్యాలెస్ వద్ద 986 మంది పోలీసు సిబ్బందిని సెక్యూరిటీ పెట్టుకుని రూ.వెయ్యి కోట్లు వెచ్చించారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఇనుప ఫెన్సింగ్ కోసం రూ.12.85 కోట్లు, ప్రహరీ నిర్మాణానికి రూ.10 కోట్లు, ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫొటో వేయడానికి రూ.13 కోట్లు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని చైర్మన్ నారాయణరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రూ.22 వేల కోట్ల బకాయిల చెల్లింపు,తీవ్ర ఆర్థిక సంక్షోభంలో అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబుపై ఏపీ అప్పులతో బకాయిలు గుదిబండగా మారాయని చైర్మన్ నారాయణరావు ఆవేదన వ్యక్తంచేశారు. జగన్ అసమర్థత కారణంగా ఒకవైపు బకాయిలు చెల్లిస్తూనే, అసలు, వడ్డీ కూడా తమ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. గడిచిన ఏడు నెలల్లో రూ.22 వేల కోట్లను ఫీజు రియింబర్స్ మెంట్, ధాన్యం కొనుగోలు, ఆరోగ్య శ్రీ బకాయిలను సీఎం చంద్రబాబునాయుడు చెల్లించారన్నారు. జగన్ చేసిన నిర్వాకంతో రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొందన్నారు. అప్పులు ఊబిలో కూరుకుపోయిన ఏపీని అభివృద్ధిపథం వైపు నడిపించడానికి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఒక వైపు అభివృద్ధి పనులు చేపడుతూనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక జగన్ సహా వైసీపీ నేతలు తప్పుడు కూతలు కూస్తూ, ఏపీ ప్రజలు విజ్ఞులని, జగన్ అవాకులు చవాకులు పట్టించుకో రని చైర్మన్ నారాయణరావు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, జిల్లా ప్రచార కార్యదర్శి పివి ఫణి కుమార్,గోకుల్ శివ, పామర్తి నరేష్, కరెడ్ల సుశీల, వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అండదండలతోనే... ఇసుక అక్రమ రవాణా



జగ్గయ్యపేట, జనవరి 30, మేజర్ న్యూస్ : పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశంలో నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా గురించి నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కనుసైగలలో ఇసుక తెలంగాణకు అక్రమ రవాణా జరుగుతుందని అన్నారు. ఇసుక అక్రమాన్ని చేసింది గాక నది ప్రవాహాన్ని డైవర్షన్ కూడా మార్చారని దానితోటి రైతులు పంటలకు నీరు అందుకా గగ్గోలు పెడుతున్నారు. ఈ నది ప్రవాహాన్ని డైవర్షన్ మార్చడం వల్ల రానున్న ఎండాకాలంలో ఎనిమిది గ్రామాల మంచినీటి సరఫరా అయ్యే స్కీం ఏదైతే ఉందో ఆ బోర్లకి నీళ్లు అందక అది ఆగిపోతుంది. ఇంతకు ముందు ఎంపీగా పని చేసిన కేశినేని నాని ఏనాడు ఇలాంటి పనులు చేయలేదని ఆయన ఎప్పుడూ టాటా ట్రస్టులు పెట్టి ప్రజలకు సేవలు, విజయవాడ పార్లమెంటు అభివృద్ధి కోరుకొన్నాడే తప్ప ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డాలేదని అన్నారు. ఈరోజు ఇసుక అక్రమ రవాణా ఎవరు నడుపుతున్నారో అని అక్కడ ఉన్న లారీ డ్రైవర్లు, జెసిపి ఆపరేటర్లు అడిగిన చెప్తున్నారు ఇది విజయవాడకు సంబంధించింది కేశినేని చిన్నిది అని చెప్పుతున్నారన్నారు. ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపించి ప్రజలకి మంచి చేస్తారు అనుకుంటే మీరు దోచుకోవటం పంచుకోవడం లాగా ఉంది అన్నారు. ఈ దోచుకోవటానికైనా మిమ్మల్ని గెలిపించింది అని అన్నారు. అధికారులందరూ నిద్రపోయారు, పోలీస్ అధికారులు రెవిన్యూ డిపార్ట్మెంట్, మైనింగ్ అధికారులు చూస్తూ ఉంటున్నారే తప్ప ప్రజల సొమ్ము గండి కొడుతుంటే ఆపే దిక్కే లేదన్నారు. సంపద సృష్టించడం అంటే ఏదో అనుకున్నాం సంపద సృష్టించడం అంటే అక్రమంగా ఇసుక మాఫియా చేయడమా? అని ఆయన మండిపడ్డారు. ఏదైతే ఈ ఇసుక అక్రమ రవాణా ఉందో మీరు ఆపకపోతే వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రజాసంఘాలని వామపక్షాల్ని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసంచేసి గెలవడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు



**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రజలను మోసంచేసి గెలవడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని కృష్ణాజిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షులు మండలి హనుమంతరావు పేర్కొన్నారు. గుడివాడ బోయ వారి వీధిలో వైసీపీ పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి హనుమంతరావు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలను సూపర్ సిక్స్ పథకాల పేరుతో మోసపూరిత వాగ్దానలు చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడన్నారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలకు రాష్ట్ర ప్రజలు మరొకసారి బలికావద్దని ఎన్నికలకు ముందే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చమని అడిగితే రాష్ట్రం అప్పుల ఊబిలో ఉంది, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేమని చంద్రబాబు మాట్లాడడం నిజంగా హాస్య పదం అంటూ మండిపడ్డారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రం అప్పుల్లో ఉందన్న విషయం చంద్రబాబుకు తెలియదా, తెలిసి కూడా ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దె ఎక్కారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు మోసాలను గ్రహించాలని, పేద ప్రజలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించిన నాయకుడు కేవలం జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అంటూ హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.నారాయణ రెడ్డి, షేక్ బాజీ, సయ్యద్, కొంకింతల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, ప్రశాంత్, దొడ్డు చిన్న, అల్లం రామ్మోహన్, తులిమిల్లి యెషయ్య, పుల్లేటికుర్తి కృష్ణ, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# హామీలు మరచి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇచ్చిన హామీలను మరచి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్న చంద్రబాబు ఇప్పటివరకు చెప్పిన పథకాలను అమలుచేయలేక పోవడం అనేది చంద్రబాబు అసమర్థత అని అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులకు ఏ నొప్పి వచ్చినా జగన్మోహన్ రెడ్డి కారణం అంటున్నారు. కులమత వర్గ తేడాలు లేకుండా పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క వర్గానికే కొమ్ము కాస్తుందని విమర్శించారు. నిరుద్యోగ భృతి కింద 83 లక్షల మందికి 12 వేల కోట్ల 43 లక్షల రూపాయలు ఇస్తామన్నప్పుడు ఆర్థిక పరిస్థితి గుర్తు రాలేద చంద్రబాబు అని ప్రశ్నించారు తిరుపతి లడ్డు కల్తీ అయిందని పుకారు పుట్టించింది మీరు కాదా అని నిలదీశారు. పవన్ కళ్యాణ్ తో చెడ్డ పనులు చేయించి జనసేన పార్టీని అల్లరి చేయాలని చంద్రబాబు చూస్తున్నారని అన్నారు గతంలో మండలి బుద్ధ ప్రసాద్ జన సైనికులను రెచ్చగొట్టి తన కార్యాలయం పై దాడి చేయడానికి పంపించడం నిజం కాదా అని ప్రశ్నించారు? అంబటి బ్రాహ్మణయ్య కుటుంబాన్ని మోసం చేసి టిడిపి టికెట్ తెచ్చుకున్న బుద్ధ ప్రసాద్ ఇప్పుడు జనసైనికులను కూడా మోసం చేయడానికి చూస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి 14 లక్షల కోట్లు అప్పు ఉందని చెప్పిన నువ్వు పథకాలు ఎలా ఇస్తానని ప్రకటించావు చంద్రబాబును అని ప్రశ్నించారు? నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్న బుద్ధ ప్రసాద్ నియోజకవర్గంలో పెద్ద పనులు అయిన ఎదురు మొండి బ్రిడ్జి కోడూరు రోడ్డు అవనిగడ్డ డంపింగ్ యార్డ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఇసుక మాఫియా బుసక మాఫియా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కనుసనల్లోనే నడుస్తున్నాయని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. చంద్రబాబు పథకాలు అమలు చేయడం సాధ్యం కాదని మాట్లాడటం కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనకి నిదర్శనం అని అన్నారు.

# ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం ?



**పామర్రు జనవరి 30 మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ విమర్శించారు. గురువారం పామర్రు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలలో పింఛన్ పెంపు ఒక హామీ మినహా మిగిలిన హామీలు అమలు చేయకపోగా ఆర్థిక పరిస్థితిని బట్టి ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రకటించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా ఎన్నో వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా నిలిపివేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇన్ని లక్షల కోట్ల అప్పులు చేశారని ఆయన పై అభాండాలు వేయడం మినహా ప్రస్తుత ప్రభుత్వం ఒక సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. ఇప్పటికే గత 8 నెలల కాలంలో 1,20,000 కోట్ల రూపాయల అప్పులు తెచ్చి ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయకుండా వాటిని దోచుకున్నారని ఆరోపించారు. ఇక పామర్రు నియోజవర్గ విషయంలో స్థానిక నాయకులు లక్షల రూపాయలు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏ ఉద్యోగి ట్రాన్స్ఫర్ కావాలన్నా లక్షలలో నగదు చెల్లించి కావలసిన పోస్టింగ్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ నియోజకవర్గంలో నెలకొంది అన్నారు. నియోజకవర్గంలోని రెవెన్యూ, పోలీస్ అధికారులు లక్షల రూపాయలు వెచ్చించి ఇక్కడకు వచ్చామని తాము వాటిని ఎలా పోగు చేసుకోవాలని ప్రశ్నించడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలని కోరారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందని, తెలుగుదేశం పార్టీ నాయకులే బెల్టు షాపులను ఏర్పాటు చేసి వేలాది రూపాయలు సమకూర్చుకుంటున్నారని ఆరోపించారు. అలాగే ఉచిత ఇసుక పేరుతో అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు. స్థానిక మాజీ శాసనసభ్యులుగా తాను ఏమైనా మాట్లాడితే కూలీల పొట్ట కొడుతున్నారని తనపై విమర్శలు చేస్తున్నారని, కానీ వారికి కేవలం 30 వేల రూపాయలు చెల్లించి మిషన్ ద్వారా రోజుకు 300 లారీలను ఎగుమతి చేస్తూ లారీకి పదివేల చొప్పున 30 నుండి 40 లక్షల రూపాయల ఆదాయాన్ని తెలుగుదేశం నాయకులు పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై ఎవరైనా విమర్శలు చేస్తే వారిపై కేసులు పెట్టి వేధించే పరిస్థితిలు నెలకొని ఉన్నాయన్నారు. ఇందుకు ఉదాహరణగా నియోజకవర్గంలో ఆరుగురు దళితులను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి చితకబాదిన సంఘటనను ఆయన వివరించారు. గత ఆగస్టు నెలలో కృష్ణా నదికి వచ్చిన వరదలకు సంబంధించి తోట్లవల్లూరు మండలంలో వచ్చిన నష్టపరిహారం 400 కోట్ల రూపాయలు టిడిపి నాయకుల ఖాతాల్లోకి దారిమళ్ళాయన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా కనీసం విచారణ కూడా జరపలేదని, అధికారులు కూడా అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీకి 40 శాతం ఓటింగ్ ఉన్నప్పటికీ తమను చిన్నచూపు చూస్తూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పమిడిముక్కల మండలంలో తహసిల్దార్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ మండలంలోని లంకపల్లి లంక భూముల్లో ఉన్న వివాదాన్ని ఆయన ఆసరాగా తీసుకుని ఎకరానికి రూ. 20,000 లు తనకు చెల్లిస్తే ఆ పొలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పిస్తానని రైతులను డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. వీటిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేయాలని ఆయన కోరారు. డబ్బు సంపాదనే పరమావధిగా రాజకీయాల్లోనికి వచ్చిన వారికి త్వరలోనే తగు బుద్ధి చెప్తామని, ఇందుకుగాను కార్యాచరణ రూపొందించుకొని పోరాటం చేస్తామని కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కైలేతోపాటు పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ళ రమాదేవి, ఆ పార్టీ నాయకులు ఆరుమళ్ళ శ్రీనాథ్ రెడ్డి, ఎంపీటీసి సభ్యులు శ్రీనివాసరావు, రత్నకుమారి, నాగమల్లేశ్వరరావు, నియోజవర్గ పరిధిలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ని సందర్శించిన కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ సందర్శించి, అక్కడ అల్పాహార ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. హైని స్కూల్ వద్ద నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు అందించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లోని మారుమూల ప్రాంతాలలో సైతం శానిటేషన్ పనులను ద్విచక్ర వాహనంపై పరిశీలించారు. సాక్షాత్తు కలెక్టర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణించడం పట్ల, నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్వయంగా కలెక్టర్ క్యాంటీన్లో టోకెన్ తీసుకొని సామాన్య ప్రజలతో కలిసి అల్పాహారం నాణ్యతను రుచి చూశారు. పదార్థాల నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఉన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే



**పామర్రు జనవరి 30 మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ కార్యాలయంలో గురువారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పింఛన్ల మంజూరు, ఇళ్ల స్థలాలు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం, గృహ నిర్మాణం, సరిహద్దు వివాదాలు తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఎమ్మెల్యే కుమార్ రాజాకు దరఖాస్తులు అందించారు. వీటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా కుమార్ రాజా దరఖాస్తుదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, లింగమనేని రామలింగేశ్వర రావు, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడీఏఎస్సీఏసీకు చెందిన బ్రెయిలీ ప్రెస్‌లో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థకు చెందిన గుంటూరు లోని బ్రెయిలీ ప్రెస్‌లో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన మెషిన్ ఆపరేటర్, బైండరు పోస్టులకు అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ఎం.ఎ. కుమార్ రాజా గురువారం ఒక ప్రకటనలో కోరారు. 18-42 మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతలు, అనుభవము యొక్క సర్టిఫికెట్ పత్రాలను జతపరచి ఫిబ్రవరి 10వ తారీఖు లోపు స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని అందచేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధల ప్రకారం వయస్సు సడలింపు వర్తిస్తుందని వివరించారు. చిరునామా : మేనేజింగ్ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ, డోర్ నెం. 74-14-2, రాజనరేంద్ర బిల్డింగ్ మొదటి అంతస్తు, యనమలకుదురు రోడ్, కృష్ణనగర్, విజయవాడ-520007. ఇతర వివరాలకు వెబ్ సైట్ www.apdascac.ap.gov.in సందర్శించగలరు.

## విస్తృతంగా తెలుగుదేశం సభ్యత్వాల నమోదు



**పామర్రు జనవరి 30 మేజర్ న్యూస్ :** పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల మండలం కమ్మిలివారిపాలెం లో గురువారం పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ యువ నాయకుడు పులివర్తి కళ్యాణ్ కుమార్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు.

# వాడవాడలా ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



## బాపుజీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా, జనవరి 30, మేజర్ న్యూస్ :** అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలో పయనించి రాష్ట్రం తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతకు బాపూజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపిన మహోన్నతుడు జాతిపిత

**ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, జనవరి 30, మేజర్ న్యూస్:** అహింస అనే అయుధంతో సూర్యుడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాతకు దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బాపుజీ వర్ధంతిని పురస్కరించుకొని కాకానీ నగర్ కార్యాలయంలో పట్టణ పార్టీ, కూటమి నేతలతో కలసి జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నవాళులు అర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరుసలో నిలిచిన జాతిపిత.. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, కులమత బేధాలను పంటాపంచలు చేశారన్నారు. సత్యాగ్రహం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన సహనశీలి అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని విడదీసి చూడలేమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జీ ఆశయాలకు అనుగుణంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. గతం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం, స్థానిక స్వపరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చామని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పాలన ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచల గ్రామంలో..



మండలం లోని కంచల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అహింసా మార్గంలో పోరాడి ఏ పదవి ఆశించకుండా దేశం కోసం అనేక రకాలుగా పోరాడిన మహానుభావుడు మహాత్మ జాతిపిత గాంధీజీ గారని, హిందూ, ముస్లిం ఐక్యత కోసం పోరాడిన మహానుభావుడు, మహోన్నతమైన వ్యక్తి గాంధీజీ అని వీరాస్వామి పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కంచల గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



**కంచికచర్ల జనవరి 30 మేజర్ న్యూస్ :** స్థానిక పెద్ద బజారులో మహాత్మా గాంధీ వర్ధంతి ఆర్యవైశ్య సంఘం, వాసవి సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జల్లా శ్రీనివాసరావు,ఊటుకూరి కుమార్, పెరుమాళ్ యశ్వంత్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం ఉద్యమాన్ని ముందుకు నడిపిన అహింసా వాది మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ పవన్. గుండా దుర్గారావు,గుండా నాగేశ్వరావు,అత్తులూరి యాదగిరి, నరసింహారావు, కొరివి కృష్ణ,ఊటుకూరు మనోజ్,జవాజి సత్యం,పమిడిమర్రి సీతారామయ్య, మిరియాల నరసింహారావు,పురుషోత్తం ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## బార్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి




**జగ్గయ్యపేట, జనవరి 30, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన బార్ అసోసియేషన్ హాల్‌లో స్వతంత్ర సమరయోధులు, న్యాయవాది జాతిపిత మహత్మ గాంధీ యొక్క వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సీనియర్ న్యాయవాదులు బి.వెంకటరామయ్య గాంధీజీ చిత్రపటంకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు అందరూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, లైబ్రరీ సెక్రెటరీ గాంధీ, మాజీ బార్ ప్రెసిడెంట్ వై ధనంజయుడు, సీనియర్ న్యాయవాదులు, రాయపూడి శ్రీనివాసరావు, కరణం నరసింహారావు, ఏ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, ఏజిపి నరసింహారావు, ఆర్ లక్ష్మీనారాయణ, రాజుగారు, బిక్షమయ్య, పారా రామారావు, అంకమరాజు, రవి, గురువులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...



**పెడన, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ ఆర్య వైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నివాళులర్పించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వాసవి ప్రార్థన మందిరంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి చిన్నా మాట్లాడుతూ శాంతి మార్గంలో ఉద్యమాలు చేస్తూ ఏదైనా సాధించవచ్చు అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహత్మ గాంధీ అని, భారతదేశ ప్రజలందరూ మహత్మ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, కార్యదర్శి జవాజి నాగు, సభ్యులు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచానికే ఆదర్శప్రాయుడు: ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ, మేజర్ న్యూస్:** అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, జాతిపిత మహత్మగాంధీ ప్రపంచానికే ఆదర్శ ప్రాయుడని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గాంధీ 67వ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ మండపంలో గురువారం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విగ్రహానికి నివాళులర్పించారు. ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ 3సార్లు మహత్మ గాంధీ గుడివాడలో పర్యటించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, విగ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, కొత్త వీరయ్య, చేకూరు జగన్మోహన్రావు, కడియాల గణేష్, షేక్ ఇబ్రహీం, ముప్పిడి నాగమల్లేశ్వరరావు, కొత్త మురళి, షేక్ జానీ, వైశ్య సంఘాల నాయకులు ఘంటసాల అరవింద్, పీవీ సుబ్బారావు, దోసపాటి హరిప్రసాద్, ఓలేటి కిషోర్ కుమార్, కూటమి నేతలు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన బాటలో ప్రపంచం నడవటం భారతీయులుగా మనకు గర్వకారణం : ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 30 మేజర్ న్యూస్:** గాంధీజీ చూపించిన బాటలో నేడు ప్రపంచమంతా నడుస్తుండడం భారతీయులుగా మనకు గర్వకారణం అని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు వరల కుమార్ రాజా పేర్కొన్నారు జాతి పెద్ద మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పామర్రు లోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వర రావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, లింగమనేని బాబురావు, కొసరాజు వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్, జనసేన నాయకులు రాజ్యలక్ష్మి, సనక కిరణ్, తెలుగుదేశం, జనసేన పార్టీ లకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశ సమైక్యతకు కృషి చేయాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రాం అశ్వరావు పాలెం సర్పంచ్ లంకమ్మ ప్రసాద్, యాసం చిట్టిబాబు, కొల్లూరు వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలి

**ఎమ్మెల్యే మండలి**



మహాత్మ గాంధీ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు సాగాలని, స్వరాజ్యాన్ని స్వరాజ్యంగా మార్చాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక గాంధీ క్షేత్రంలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ జీవిత చరిత్రపై వ్యాస రచన, దేశ భక్తి పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కూనపురెడ్డి చంద్రశేఖర్, గుడిసెవ విష్ణు ప్రసాద్‌లు పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా పలువు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. ఈ పోటీలలో యోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాట్నంతో మహాత్మాగాంధీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాసం చిట్టిబాబు, కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు మర్రె గంగయ్య, సిద్ధినేని అశోక్ నాయుడు, యక్కటి నాగరాజు, నాయకులు ఘంటసాల రాజమోహనరావు, లుక్కా శ్రీనివాసరావు, గుడివాక శివరావు, దేగల రాఘవ, గుగ్గిలం శ్యాంకుమార్, రేపల్లె అంకినీడు, భోగిరెడ్డి బుజ్జిబాబు, ముళ్లపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో ...



అవనిగడ్డ, మేజర్ న్యూస్, నేటి తరానికి స్ఫూర్తి మహాత్మా గాంధీ ఆశయాలు అని మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గం మనకు స్వతంత్రాన్ని సాధించిపెట్టిందన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైసీపీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు గాజులు జై గోపాల్ చింతలపూడి బాలు తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో




**పామర్రు జనవరి 30 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పామర్రు సెంటర్లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఘంటసాల సాయిరాం, కంచర్ల జనార్ధన రావు, కోశాధికారి ప్రణీత్ కోట, ఆర్యవైశ్య సంఘం నాయకులు పరిసే నాంచారయ్య, బొగ్గవరపు శ్రీనివాస్, వూటుకూరి పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## జగ్గయ్యపేటమున్సిపల్ కార్యాలయంలో



**జగ్గయ్యపేట, జనవరి 30 మేజర్ న్యూస్ :** పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. వైసీపీ నేతలు మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలుగా కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం అందించిన జాతి పిత మహాత్మా గాంధీ అన్నారు. 1948 జనవరి 30న బిర్లా హౌస్ వద్ద నాథూరామ్ గాడ్సే అందరూ చూస్తుండగా మహాత్ముడిపై కాల్పులు జరిపాడు. హే రామ్ అంటూ ఆ మహనీయుడు ప్రాణాలు విడిచాడు. ఇవాళ ఆ మహాత్ముడి 77వ వర్ధంతి గాంధీ వర్ధంతి రోజును దేశం మొత్తం జరుపుకుంటారన్నారు. గాంధీ చేసిన పోరాటం ప్రపంచమంతటినీ ఆకర్షించింది. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమైంది. 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదిరించిపోరాడిన ఘనత గాంధీజీది అని పేర్కొన్నారు. అదే గాంధీ కలల కన్నా గ్రామ స్వరాజ్యాన్ని జగన్ ప్రభుత్వంలో సహకారం చేసి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి, గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని పునాది వేశారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, షేక్ రఫీ జుబేరు, సర్పంచ్ సూరిబాబు, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు బద్దు నాయక్, కన్నమాల శామ్యూల్, ప్రముఖ న్యాయవాది సత్య శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శీలం ప్రభాకర్, జవాజీ నరసింహారావు, గోగుల వెంకయ్య, గంగోలు వినోద్ కుమార్, గొట్టిపాళ్ళ సురేష్, దర్శి గోపికృష్ణ, దేవరశెట్టి అంజి, జంగాల వాసు (గాంధీ), ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని మార్గం అనుసరణీయం..



**జగ్గయ్యపేట,జనవరి 30, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డు లోని పార్టీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పట్టణ జనసేన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలతో బ్రిటిష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని, మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం అనుసరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, కాశీ కిషోర్, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, జనసేన నాయకులు కోసూరి ప్రహ్లాద్, ఆవాల భవానీ ప్రసాద్, చిన్ని దుర్గారావు, కాకర్ల లక్ష్మీ నారాయణ, చిన్ని దుర్గారావు, నాగంళ్ళ సందీప్, మేడూరి వెంకటాద్రి (బబ్లూ),పానుగంటి శ్రీనివాసరావు, పోలంపల్లి బాలకోటి, అల్లా బక్షు, మొవ్వా రాము తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గాంధీకి ఘన నివాళి



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావు, సిబ్బంది మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి ర్పించారు. గాంధీ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. గాంధీ సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



## జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి


**గన్నవరం, జనవరి 30, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ సూచించారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాపు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించారని చెప్పారు. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరత మాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. 20 వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరని చెప్పుకొచ్చారు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారని, భారతదేశంపై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు : వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీకి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం తమ చాంబర్లో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సత్యం, అహింస తమ ఆయుధాలుగా భారతదేశ స్వాతంత్రానికి తోడ్పడిన మహనీయుని గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, స్వచ్ఛత భారత్ అంటూ సంకల్పించిన మహాత్ముని మార్గదర్శకాలలో మనం నడవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, ఎకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్:** ఎ. కొండూరు మండలంలోని రేపూడి గ్రామానికి చెందిన పాలంకి చెన్నారెడ్డి, గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరువూరు ఏఎంసి మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటన్నారు. తెలుగుదేశం పార్టీ మృతుని కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండండి మీకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ఓదార్చారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ 10, వేలఆర్థిక సహాయం అందజేశారు. ప్రజా శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పార్టీ పటిష్టతకుఎప్పుడూ ముందుండే అలవాల రమేష్ రెడ్డి ఈ విషాద సమయంలో కూడా బాధిత కుటుంబానికి అండగా నిలిచి, తన సేవాభావాన్ని దాతృత్వాన్ని చాటుకున్నారు. అలానే అదే గ్రామానికి చెందిన భూక్యా రమణ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలుసుకొని రమేష్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపూడి తండా కుమ్మరికుంట తండా మరియు రేపూడి క్లస్టర్ ఇన్‌చార్జ్, చెరువు ప్రెసిడెంట్ బాబు రెడ్డి అలాగే సురేష్ రెడ్డి, జంగా సత్యం, చిలుకూరి బోసి రెడ్డి, సుంకర మురళి, పలంకి వాసు, దోడ బ్రహ్మ రెడ్డి, తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ప్రభుత్వాసుపత్రి 10 సిమెంట్ బెంచీల వితరణ

**గన్నవరం, జనవరి 30, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రభుత్వాసుపత్రికి "మానవత" స్వచ్ఛంధ సంస్థ రూ.40 వేలు విలువ గల10 సిమెంట్ బెంచీలను వితరణ చేసింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యములో సంస్థ స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు మదుపల్లి బాల కృష్ణ మూర్తి, కర్రా వరప్రసాదరావులు వీటిని ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్లు దేవినేని సులోచనా రాణి, బి. నాగప్రసాద్, రాష్ట్ర వాక్సిన్ కేంద్ర అధికారి దేవానంద్, ప్రధాన వైద్యాధికారి సారమ్మలకు గురువారం అప్పగించారు. మదుపల్లి బాలకృష్ణ మూర్తి, మోటమర్రి శేఖర్, ముక్కామల సుబ్బారావు, కర్రా వర ప్రసాదరావు, పొట్లూరి రామకృష్ణారావు, వీసం ప్రసాదరావు, పలగాని శివాజీ, దోనవల్లి నాగేశ్వరరావులు వితరణ చేసారు. ఈ బెంచీలు.. ఆసుపత్రికి వచ్చే వ్యాధిగ్రస్తులకు, వారి సహాయకులకు ఎంతగానో ఉపకరిస్తాయని, వీటిని అందించిన మానవతా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పువ్వుల ఆదినారాయణ, మద్ది రాధిక, సయ్యద్ లాల్, నూతక్కి రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో తొరగుంటపాలెంనకు చెందిన సట్టు వంశీ గత కొంతకాలంగా గుండె సమస్యతో బాధపడుతూ విజయవాడ రమేష్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. గుండె ఆపరేషన్కు సరిపడ నంత డబ్బులు లేకపోవడం వలన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి విషయం తెలుపుగా ఎమ్మెల్యే లెటర్ ద్వారా సీఎం సహాయనిధి నుండి మంజూరైన 2,20,000 (రెండు లక్షల ఇరవై వేలు) రూపాయల ఎల్ఓసిను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, చిలుకూరి కార్తీక్, అలసకానీ నరసింహారావు, తోట నాగరాజు, పూజల కొండ పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యత కమిషనర్ ఆరా..



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ఎలా ఉందని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా భావాజీపేటలోని గులాబీ తోట, లో ఉన్న అన్న క్యాంటీన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజలను స్వయంగా మెనూ కు తగ్గట్టుగా ఆహారం పెడుతున్నారా, నాణ్యత ఎలా ఉంది, అన్న క్యాంటీన్ లో సమయానికి ఆహారం అందుతుందా, డబ్బులు ఎంత చెల్లించవలసి వస్తుంది, వంటి విషయాలపై ఆరా తీశారు. ప్రతి అన్న క్యాంటీన్ ను పర్యవేక్షించడానికి ఉన్న నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు నాణ్యతను, పరిశుభ్రతను చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు, వీఆర్వోలతో తహసీల్దార్ సమావేశం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కృష్ణా- గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి గురువారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున ఒకటో తేదీన పంపిణీచేయు సామాజిక ఫించన్లను లబ్ధిదారులకు అందించే సమయంలో రాజకీయపార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు లేకుండా చూసుకోవాలని తహసీల్దార్ తెలియచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల చిత్రపటాలు లేకుండానూ, గ్రామంలో ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగించేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల్లో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గ కమిటీలో ఇటీవలమచిలీపట్నం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన లోల్లా కుటుంబ శాస్త్రిని గురువారం మంత్రి కొల్లు రవీంద్ర ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎన్నికలలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బ్రాహ్మణ సంక్షేమానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.వేదం చదివిన యువతకు యువ నేస్తం కింద మూడు వేల రూపాయలు అందజేయడం జరుగుతోంది అన్నారు.అలాగే త్వరలో జరగబోయే దేవస్థానాల కమిటీలలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం బ్రాహ్మణులను కూడా దేవస్థాన కమిటీలలో తీసుకోవడం జరుగుతుంది అన్నారు. రాష్ట్రంలో నిరుపేద బ్రాహ్మణులను ఆదుకునే విధంగా వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది అన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన విధంగా అన్ని వర్గాల సంక్షేమంతో పాటు బ్రాహ్మణుల సంక్షేమానికి కూడా కట్టుబడి ఉంది అన్నారు. రాష్ట్రంలో అర్చక, పురోహితుల సమస్యలు ఏమున్నా సరే దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లొ ల్లా కుటుంబ శాస్త్రి, వేమూరి నాగ సాయి శర్మ, చిత్రపులీల, కే రాము, జొన్నలగడ్డ శ్రీనివాస్, రేమాని రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు హైవే బస్టాండ్ని వినియోగంలోకి తీసుకురావాలి



**జగ్గయ్యపేట,జనవరి 30, మేజర్ న్యూస్ :** విజయవాడలో పండిట్ నెహ్రూ బస్టాండ్లో గురువారం ఆర్టీసీ ఆర్.ఎం కి జగ్గయ్యపేట లోని పూర్తి అయి ప్రారంభమైన హైవే బస్టాండ్ను ఉపయోగంలోకి తెచ్చుట గురించి వివరించి వినతి పత్రం ద్వారా అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. పట్టణానికి అనుబంధంగా నేషనల్ హైవే లో ఆటోనగర్ పక్కన సంవత్సరం క్రితం హైవే బస్టాండ్ ను సుమారుగా రూ. కోటి ఖర్చుతో నిర్మించి ప్రారంభించారు. ప్రయాణికులకు హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం ఇతర సుదూర ప్రాంతాలకు తిరిగే వారికి సౌకర్యవంతంగా ఉండటం కోసం సర్వాంగ సుందరంగా హైవే బస్టాండ్ను తీర్చిదిద్దారు. టాయి లెట్స్తో సహ అన్ని పూర్తి చేయబడినవి. గత సంవత్సరం క్రితం ఏ.పి.యస్. ఆర్.టి.సి. ఎం.డి.ప్రస్తుత రాష్ట్ర పోలీస్ డి.జి.పి. ద్వారక తిరుమల రావు ఆధ్వర్యంలో హైవే బస్టాండ్ ను ప్రారంభించారు. అప్పటి నుండి ఈ బస్టాండ్ నిరుపయోగంగా ఉండటం చేత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉంది. హైవే బస్టాండ్ నిరుపయోగంగా ఉండటం చేత ప్రస్తుత ప్రయాణికులు హైవేలోనే బస్సులు ఎక్కటం దిగటం ఎండలో, వానలో లాగేజీలతో ఇబ్బంది పడటం, రాత్రి పూట మహిళలకు తగిన భద్రత హైవేలో లేకపోవటం చేత ఈ ప్రాంత ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. ప్రారంభించుకొని పూర్తయిన హైవే బస్టాండ్ ను వెంటనే బస్సులు ఆపి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తేవాలని ఈ ప్రాంత ప్రయాణీకుల కష్టాలు తీర్చాలని వారికి ఆయన తెలియజేశారు.




## ఖాళీ కడుపులతో విధులు నిర్వహిస్తున్నాం..

**ఏరియా అసుపత్రి సఫాయి కార్మికుల నిరసన**

**తక్షణమే కార్మికులకు జీతాలు, పీఎఫ్ లు చెల్లించాలి**

**ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు గూడపాటి**

**గుడివాడ, మేజర్ న్యూస్:** 2 నెలలుగా ఖాళీ కడుపులతో విధులు నిర్వహిస్తున్నా ప్రభుత్వ పెద్దలకు మనస్సు కరగడం లేదని ఏరియా అసుపత్రి సఫాయి కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ ఏరియా అసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు తమకు 2నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంపై అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా అసుపత్రి వద్ద గురువారం ఆందోళనకు దిగారు. ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్ బాబు నేతృత్వంలో ఈ ఆందోళన కార్యక్రమం జరిగింది. 2నెలల జీతాలు చెల్లించాలని, గత 3 సంవత్సరాలుగా పీఎఫ్లు కడుతున్నా ఖాతాల్లో జామచేయకుండా కాంట్రాక్టర్ మోసం చేస్తున్నట్లు చెప్పారు. వాటిని వెంటనే తమఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు పిలుపిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్బాబు, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణలు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ అసుపత్రుల కార్మికులకు కాంట్రాక్టర్ 2నెల నుండి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. 16 వేలు జీతం ఇస్తామని పిఎఫ్లు కడుతున్నట్లు మోసం చేసి రూ. 8వేలు మాత్రమే చెల్లిస్తున్నాడన్నారు. పిఎఫ్లు గత 3వస్తత్సరాలు నుండి చెల్లిస్తున్నట్లు నమ్మ బలికి కట్టకుండ మోసం చేస్తున్నట్లు తెలిపారు. తక్షణమే బాకాయి ఉన్న 2నెల జీతాలు ఇవ్వాలని, పిఎఫ్లను కట్టించి, రూ.18వేలు జీతాలు చెల్లించక పోతే సమ్మెను ఉధృతతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వద్దాది రమణమ్మ, కనుమూరి విజలక్ష్మీ, వెల్పూల ధనలక్ష్మీ, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మవతి, కోటేశ్వరమ్మ, థెరిజమ్మ, మణిమ్మ పాల్గొన్నారు.

## ఎన్నికల బూత్లను పరిశీలించిన తహసీల్దార్, రాజకీయ పార్టీల నేతల



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చల్లపల్లి మండలంలోని రాజకీయ పార్టీల నేతలతో చల్లపల్లి తహసీల్దార్ డి. వనజాక్షి గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చల్లపల్లి మండలంలో రెండు పోలింగ్ బూత్లను చల్లపల్లిలోని ఎస్సార్వైఎస్పీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 2037 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 1138, స్త్రీలు 899 ఉన్నట్లు వివరించారు. తొలుత ఎస్సార్వైఎస్పీ కళాశాలలో 189, 190 పోలింగ్ బూత్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తహసీల్దార్తో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నేతలు మోర్ల రాంబాబు, హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ, మీర్ రిజ్వాన్, యద్దనపూడి మధు, పిండి రేవతి, ఆర్ఐ ఘంటసాల కృష్ణ మోహన్, వీఆర్వోలు మట్టా ఆంజనేయులు, పెనుమూడి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం, జనవరి 30, మేజర్ న్యూస్ :** వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ వ్యాఖ్యానించారు. గురువారం విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి హాయంలో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పుతో, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, లక్షా 40 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపు భారం రాష్ట ఖజానాపై పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను ఇలా మొత్తం సుమారు రూ.22 వేల కోట్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందన్నారు. విద్యవస్థను, వైద్యఆరోగ్య వ్యవస్థను నాశనం చేసారని దుయ్యబట్టారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.450 కోట్లు, చిక్కిలు, కోడిగుడ్లు రూ.256 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు రూ.20 వేల కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ.19వేల కోట్లు, గృహనిర్మాణం బకాయిలు రూ.7,800 కోట్లు, ఉపాధి హామీ బకాయిలు రూ.2,100 కోట్లు ఇలా మొత్తం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని చెప్పారు. ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా బకాయిలు పెట్టలేదని చెప్పారు. ఇలా తెచ్చిన అప్పులను ప్రభుత్వం ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం వంటి వాటిపైన కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి విలాసాలు, జల్సాలకు ఖర్చు చేశారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి విలాసాలు, జల్సాలకు రూ.19,871.35 కోట్ల ప్రభుత్వ ధనం దుబారా చేశారన్నారు. రుషి కొండపై విలావసవంతమైన భవనాల నిర్మాణానికి రూ.600 కోట్లు, ప్రకటనల పేరుతో తన సొంత పత్రిక సాక్షి పత్రికకు దోచిపెట్టిన మొత్తం రూ.500 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు ప్రజాధనం ఖర్చు రూ.15.25 కోట్లు,



పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలకు రూ.13 కోట్లను ఖర్చు చేశారని వెల్లడించారు. అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్‌కు అనుమతులు ఇలా ప్రతి దాంట్లో అశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లను జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన అనుచరణగణం దోచుకున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన ఘనత జగన్ దే అని విమర్శించారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కోనుగోలు రేషన్ బియ్యంలో చేతివాటం చూపారని అన్నారు. చివరకు చిన్నారుల పోషణకు పెట్టే చిక్కిలు, కోడిగుడ్ల వంటి వాటిల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐయిదేళ్ళ పాలన రాష్ట్ర ప్రజల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా అబద్ధాలు మానని వైసీపీ నాయకులు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు



**నందిగామ, జనవరి 30, మేజర్ న్యూస్:** వై సీ పీ నాయకులు చంద్రబాబు గచెప్పని మాటలను చెప్పినట్లు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తే ప్రజల చీత్కారం తప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ చంద్రబాబు మాటలు వక్రీకరించి తప్పుడు ప్రఛారం చేస్తున్న మాజీ శాసనసభ్యుడు మొండితోక అప్ర యత్నం తక్షణం మానుకోవాలి.మీజగన్ పాలనలో మీరు చేసిన ఆర్థిక అరాచకం ప్రజలు మరువలేదు. అమరావతి విధ్వంసం, పోలవరం నిలుపుదల చేసిన పాపం, ఇసుక పేరుతో మద్యం పేరుతో చేసిన దోపిడీ, ఇళ్ళ స్థలాల పేరుతో,స్థలాల మెరక పేరుతో చేసిన దోపిడీ, ప్రజానీకం ఎన్నటికీ మరచిపోరు. గాడితప్పిన ఆర్థిక వ్య వస్త ను గాడిలో పెడుతున్న చంద్రబాబు ని చూసి బుద్ధి తెచ్చుకోండి. లేక పోతే ప్రజా క్షేత్రంలో ప్రజలు మీకు బుద్ధి చెప్పడానికి ఎదురు చూస్తున్నారు అని అన్నారు.

# కనుల పండుగగా స్వామివారి శాంతి కళ్యాణం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో కొలువై ఉన్న అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి వారి శాంతి కళ్యాణం కనుల పండుగగా జరిగింది గురువారం వేకువ జామునే ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి, వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. స్వామివారి కల్యాణాన్ని వీక్షించేందుకు మండల నలుమూల నుండి భక్తులు భారీ గా తరలివచ్చి స్వామివారి శాంతి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయఅభివృద్ధి కమిటీ చైర్మన్ మండలి భవన్నారాయణ, పంచాయతీ ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పలువురు ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



## నిబద్ధత, క్రమశిక్షణకు మారు పేరు

# టీడీపీ కార్యకర్తలు

### మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూటికి నూరు శాతం మెంబర్ షిప్ పూర్తి చేయడం నాయకుల నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్లోని ఎస్టీ కాలనీలో నూరు శాతం మెంబర్ షిప్ పూర్తి చేయడం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కాలనీ ప్రజలు,నాయకులతో ఏర్పాటు చేసిన సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇచ్చిన టార్గెట్ నూటికి నూరు శాతం పూర్తి చేయడం అభినందనీయం అన్నారు. ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి కార్యకర్తకూ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పార్టీకి కార్యకర్తల్ని నడిపిస్తుంది. కానీ కార్యకర్తలతో నడిపించబడుతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతమని నేడు నూటికి నూరు శాతం సభ్యత్వ నమోదు పూర్తి చేసి మరోసారి నిరూపించుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 200 కుటుంబాలకు నిత్యవసర సరుకులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ రేగులంకకు చెందిన 200 కుటుంబాలకు గురువారం నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో టి జి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మల సత్యం ట్రస్ట్ సభ్యులు శ్యాం కుమార్, టి సి ఆర్ టీం నకు సంబంధించిన సభ్యులు 200 కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఇస్మాయిల్ ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు. మండల దినేష్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలి



**జగ్గయ్యపేట,జనవరి 30 మేజర్ న్యూస్ :** పట్టణంలో చెరువు బజార్‌లోని ఊర చెరువు పార్క్‌లో గల సుమారు 40 మొక్కలను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు నాశనం చేశారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పార్క్ లోని ధ్వంసమైన మొక్కలను పరిశీలించిన అనంతరం పట్టణ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ కి వినతి పత్రం అందజేశారు. ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి వారికి వెంటనే శిక్ష పడేలా చూడాలని అన్నారు.తిరిగి వాటి స్థానంలో కొత్త మొక్కలు ఏర్పాటు చేయాలని, పార్క్ కు భద్రత కల్పించాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో వారి కృషితో పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉండేందుకు సుమారు రూ.మూడు కోట్ల నిధులతో పార్క్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయించారని వారు తెలిపారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన పశ్చిమ గోదావరి జిల్లాలోని కడియం కు ఉదయభాను స్వయంగా వెళ్ళి మొక్కలను తీసుకువచ్చారని చెప్పారు. ఈ పార్క్ పట్టణంలోని చాలా మందికి ఆహ్లాదాన్నిస్తుందని అలాంటి చోట కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 40 మొక్కలను ధ్వంసం చేయడం ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ధ్వంసమైన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు ఏర్పాటు చేయాలని, మరొకమారు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాశీ కిషోర్, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, జనసేన నాయకులు కోసూరి ప్రహ్లాద్, ఆవాల భవానీ ప్రసాద్, బజారు సాయి, కాకర్ల లక్ష్మీ నారాయణ, మేడూరి వెంకటాద్రి (బబ్లూ), పోలంపల్లి బాలకోటి, అరవింద్, మాడుగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను అమలు చేయండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కృష్ణా – గుంటూరు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో, జాతీయ నాయకులను మినహాయించి, రాజకీయ నాయకుల విగ్రహాలను కప్పివేయాలని, ఫ్లెక్సీలు, బానర్లు తక్షణమే తొలగించాలని, గురువారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.

# సమస్య ఏదైనా తనకు నేరుగా తెలియజేయండి



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "ప్రజలారా ప్రశ్నించండి... మీరు ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందంటూ" ద్విచక్ర వాహనంపై గుడివాడ పుర వీధుల్లో ఆయన గురువారం పర్యటించారు. గన్‌మ్యాన్, వ్యక్తిగత సిబ్బంది లేకుండానే రాము ఈ పర్యటన చేసారు. రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు, దుకాణదారులు, టీ స్టాల్స్, హోటళ్లకు వెళుతూ ప్రజలతో మాట్లాడారు. రాము వెంట ఆఖరికి మీడియాను గాని అధికారులను కానీ ఎవరిని రానివ్వకుండా ప్రత్యక్షంగా ప్రజల వద్దకు వెళ్లి వాళ్లతో ముచ్చటించారు.. " నన్ను ఎన్నుకున్న మీకు నాకు మధ్య.. మధ్యవర్తులు ఉండరు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడేందుకే వెళుతున్నా అంటూ మీడియాకు తెలియజేశారు. తాను అడిగిన ప్రశ్నలకు ప్రజలు సంతృప్తికరమైన సమాధానాలు ఇస్తున్నారన్నారు. గుడివాడలో కొన్ని వర్గాల నుంచి టీడీపీకి చెందినవారు డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారంపై ప్రజలను నేరుగా ప్రశ్నించినట్లు తెలిపారు. అనేక ప్రాంతాల్లో తిరిగిన తనకు అలాంటిదేం లేదని ప్రజలు నేరుగా చెప్పారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు.

తమ తమ ప్రాంతంలో అధికారులు కానీ, రాజకీయపక్షాలు కానీ ఎక్కడైనా అవినీతికి అక్రమాలకు పాల్పడితే తక్షణమే సమాచారం ఇవ్వాలని తాను కలిసిన ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ప్రధాన రహదారులతో పాటు రైతు బజార్లోనూ రాము తిరిగారు. 'గుడివాడ అభివృద్ధికి మీకేం కావాలి నేనేం చేయాలి నేరుగా నాతో చెప్పండనీ ప్రజలతో అన్నారు. నేరుగా మీ సమస్యలు ఇబ్బందులు నాకు తెలియచేయండి. మీ ప్రాంతంలోని అపరిస్కృత సమస్యలను తెలియజేసి వెంటనే వాటి పరిష్కారానికి నాంది పలకాలి" అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తాను కలిసిన ప్రజలను కోరారు.

# సోలార్ విద్యుత్‌పై పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేయాలి



## పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** పీఎం సూర్యఘర్ పథకంపై టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం చేసి ఎక్కువ మంది సోలార్ విద్యుత్‌ను వినియోగించే విధంగా చేయాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో గురువారం ఉదయం పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహనా సదస్సు జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై మాట్లాడారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ సోలార్ ప్యానల్స్ ను అమర్చుకోవడం ద్వారా ప్రతి ఇంటిలోనూ విద్యుత్ బిల్లు చెల్లించకుండా కరెంట్‌ను వినియోగించుకోవచ్చునని అన్నారు. సోలార్ ఎనర్జీ గురించి పత్రికల్లో, టీవీల్లో వస్తున్న ప్రకటనలు చూసి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. బ్యాంకు రుణాలను తీసుకుని సోలార్ ప్యానల్స్‌ను అమర్చుకోవడం ద్వారా కరెంట్ బిల్లుకు చెల్లించే డబ్బులు కంటే చాలా తక్కువ మొత్తంలోనే బ్యాంకుకు చెల్లించవచ్చునని చెప్పారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో బ్యాంకు రుణం తీరిపోతుందని, అప్పుడు ఉచితంగానే కరెంట్‌ను వినియోగించుకోవచ్చునని వివరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోలార్ విద్యుత్ గురించి అవగాహన పెంచుకుని విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు.

పీఎం సూర్యఘర్ ఎన్టీఆర్, కృష్ణా జిల్లా నోడల్ అధికారి భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఒక విద్యుత్ వినియోగదారుడికి 3 కిలో వాట్ సోలార్ విద్యుత్ ప్యానెల్‌కు ఏర్పాటు చేసుకుంటే రూ.78 వేలను ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగానే సోలార్ ప్యానెల్స్‌ను అమర్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే ఈ సోలార్ ప్యానెల్స్ అందచేస్తామన్నారు. ఉమ్మడి ఎన్టీఆర్ జిల్లాలో 74 వేల మంది ఎస్సీ, ఎస్టీల ఇళ్ళకు సోలార్ ప్యానల్స్ అమర్చేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశామని, అతి త్వరలోనే సోలార్ ప్యానల్స్ అమర్చుతామని అన్నారు. సోలార్ ప్యానెల్ ఒక సారి అమరిస్తే 30 సంవత్సరాల వరకు పని చేస్తాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపై విద్యుత్ భారాలు పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యదర్శి చెన్నుపాటి గాంధి, కార్పోరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, ఇతర నాయకులు గద్దె క్రాంతి కుమార్, దేవరపల్లి ఆంజనేయులు, దాసరి గాబ్రియేలు, నందిపాటి దేవానంద్, దోమకొండ రవి, జక్కుల సుబ్బారావు, దున్నా ఏసురత్నం, శౌరిలతో పాటుగా పలువురు డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడం అభినందనీయం

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ శ్రీధర్





**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** భవానిపురం 39 వ డివిజన్ ఆర్ టి సి వర్క్ షాపు రోడ్డులోని యస్ కన్వెన్షన్ సమీపంలో ఉన్న భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌ను విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జ్ శ్రీధర్ గురువారం సందర్శించారు. శ్రీధర్ కు ప్రిన్సిపాల్ జె సునీత, సిబ్బంది, ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు స్వాగతం పలికారు. సెంటర్ ప్రిన్సిపాల్ సునీత పుట్టినరోజు సందర్భంగా సెంటర్లో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో శ్రీధర్ పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. కొంతసేపు ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులతో శ్రీధర్ ముచ్చటించారు. సెంటర్‌లో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు అందిస్తున్న ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ,ఆక్యూపేషన్ థెరపీ వంటి సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతో ఓర్పు,నేర్పుతో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు సేవ చేస్తున్న సిబ్బందిని కొనియాడారు. ఇటువంటి విద్యార్థులకు సేవలందించడం చాలా గొప్పఅవకాశమని శ్రీధర్ తెలిపారు. ఇంట్లో సాధారణ పిల్లలను చూసుకోవడమే కష్టతరం అవుతున్న నేటి రోజుల్లో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతూ వారికి విద్యాబుద్ధులు నేర్పడం అభినందనీయమన్నారు. సమాజంలో సేవ గుణం కలిగిన వారు మాత్రమే ఇటువంటి సేవలు అందించగలరని శ్రీధర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ శ్రీధర్‌ని సెంటర్ ప్రిన్సిపాల్ సునీత, ప్రసాద్, సిబ్బంది శాలువా, మెమెంటోలతో సత్కరించారు.

# కౌన్సిలర్ వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



## అభివృద్ధి కోసం కలిసి వచ్చేవారికి స్నేహహస్తం అందిస్తున్నాం

## ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జనవరి 30, మేజర్ న్యూస్:** ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. నందిగామలో ఆ పార్టీ భారీ షాక్ తగిలింది. నందిగామ పట్టణ తెలుగుదేశం పార్టీ నేతల నేతృత్వంలో నందిగామ మున్సిపాలిటీ కి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ టీడీపీలో చేరారు.గురువారం నందిగామ పట్టణం కాకానీ నగర్ కార్యాలయంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో తెదేపాలో చేరారు. కార్యాలయంలో వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎన్నికల్లో ఓటమి నుంచి వైఎస్సార్సీపీ గుణపాఠం నేర్చుకోలేదని, ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారని తంగిరాల సౌమ్య ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సిహెచ్.శ్రీనివాసు



**విజయవాడ మేజర్ న్యూస్ :** రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సిహెచ్.శ్రీనివాసు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా షేక్ బాబర్ వలితో పాటు పలువురు వైద్యులు హాస్పిటల్ సిబ్బంది సూపరింటెండెంట్‌కు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ లోని పలు విభాగాలను ఆయన పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంతో పాటు అన్ని సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసు తెలియజేశారు.

## కోహన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో.. అంబులెన్సును ప్రారంభించిన యువనాయకులు శ్రీరాం చినబాబు



**జగ్గయ్యపేట, జనవరి 30, మేజర్ న్యూస్ :** మండలంలో ముక్త్యాల గ్రామంలో కోహన్స్ లైఫ్ సైన్సెస్ వారి సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా ముక్త్యాల గ్రామ ప్రజల అవసరం నిమిత్తం ఏర్పాటు చేసిన అంబులెన్సును కోహెన్స్ ప్రతినిధులతో కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చినబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సేవలకు అత్యవసర వాహన సేవలు అవసరమన్నారు. ప్రజలందరూ 108 సేవలు వినియోగించుకోవాలన్నారు. గ్రామానికి అంబులెన్స్ ను ఏర్పాటు చేసిన కోహన్స్ ఫార్మా కంపెనీ వారిని చినబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, సీనియర్ జనరల్ హెచ్ ఆర్ మేనేజర్ వెంకట్రావు, గ్రామ సర్పంచ్ షేక్ అస్మతూన్, గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్‌లో 4వ డివిజన్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మిక తనిఖీలు చేసి పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. పలుచోట్ల తడి పొడి చెత్త వేరు చేయకుండా ఒకే దాంట్లో వేయడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ డోర్ టు డోర్ వెళ్లి ఇళ్ల యజమానులు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999